మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగుళాంబ గద్వాల /నారాయణపేట

# ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట...

**- ఎన్నికల కోసమే హడావిడిగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం**

**- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పరిశీలించిన నాగం**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. 20 శాతం కూడా పూర్తి కానీ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఎలా ప్రారంభించారని కేసీఆర్‌ను నిలీశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి నాగం జనార్ధన్‌రెడ్డి నార్లాపూర్ వద్ద ఇటీవల ప్రారంభించిన డెలివరీ సిస్టర్న్‌ని పరిశీలించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువలకు ఇంకా టెండర్లు పిలువడం కూడా పూర్తి కాలేదన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రాజెక్టు పూర్తైనట్లు నమ్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తూతూ మంత్రంగా రెండు, మూడు గంటల మాత్రమే నడిపి పాలమూరు సస్యశ్యామలం అయిందని గొప్పలు చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక మోటారును ఆన్ చేస్తే పండుగ కాదని, పంట పొలాలకు ఎత్తిపోతల నీరు అందినప్పుడే రైతన్నలకు అసలైన పండుగ అని చెప్పుకోచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలోను ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఎలూరు వద్ద పంపు మోటార్లు పాడవడానికి అసలు కారణం, నార్లాపూర్ వద్ద అండర్ గ్రౌండ్ పంప్ హౌస్ నిర్మించచడమేనని చెప్పుకొచ్చారు. కృష్ణా జలాల విషయంలోను ప్రభుత్వ వైఖరిని నాగం ఎండగట్టారు. రాష్ట్రానికి 574 టీఎంసీల వాటా దక్కాల్సి ఉండగా, 299టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్ ఎలా సంతకం పెట్టారని దుయ్యబట్టారు. కల్వకుర్తి ప్రాజెక్టు దిగువన సాగు చేస్తున్న రైతులకు ఎన్ని రోజుల్లో నీళ్లను విడుదల చేస్తారో చెప్పాలని నాగం డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పర్యటనలో నాగం వెంట కాంగ్రెస్‌నాయకులు శశిధర్‌రెడ్డి, అర్థం రవి, బాలాగౌడ్, పాండు, కోటయ్య, ఐతోల్ లక్ష్మయ్య, సంతోష్‌రావు, మిద్దె రాములు, బంగారి పర్వతాలు తదితరులు ఉన్నారు.



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పరిశీలిస్తున్న నాగం జనార్ధన్‌రెడ్డి



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో చుక్కనీరు లేని దృశ్యం

# వచ్చే నెల తాసిల్దార్ కార్యాలయం ప్రారంభిస్తాం..!

**- త్వరితగతిన తుది మెరుగులు అద్దాలి**

**- నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** తాసిల్దార్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం జడ్చర్ల సిగ్నల్ గడ్డ వద్ద ఉన్న పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న తాసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనకార్యాలయం అందుబాటులోకి వస్తే ప్రజలు సేవలు మరింత త్వరితగతిన అందుతాయన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. వీలైనంత త్వరంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు.



తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కాంగ్రెస్ వీడి బీఆర్‌ఎస్‌లోకి..**

బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. మూడు గంటల కాంగ్రెస్ విధానాన్ని వ్యతిరేచస్తూ వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్ అందజేస్తున్న బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్ రఘురాంగౌడ్, నాయకులు నాగిరెడ్డి, సుదర్శన్‌గౌడ్, జయరాజ్, శ్యాం ఉన్నారు.




పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# నెలాఖరులోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి..

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**ధరూర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎపిజివిబి బ్యాంక్‌ను సందర్శించి రైతు రుణమాఫీని పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంకుపరిధిలో 1388 మందికి రుణమాఫీ వర్తించగా వారికి రుణమాఫీ అయిందా లేదా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీకి వస్తే వారికి మాఫీ అయిందా లేదా వివరాలు తెలియజేయాలన్నారు. కొత్తగా రుణం పొందాలనుకుంటే రైతులకు రుణం అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి రైతు రుణమాఫీ గురించి వివరించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంక్ మేనేజర్‌ని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గద్వాలలోని ఎస్‌బిఐ బ్యాంకును సందర్శించి రుణమాఫీ వివరాలు తెలుసుకున్నారు. ఎస్‌బిఐ బ్యాంకు పరిధిలో 998 మందికి రుణమాఫీ కాగా 254 మందికి క్లియర్ చేశారు. మిగతా వారికి నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం అయ్యపురెడ్డి, డిఎఓ గోవిందనాయక్, ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ రతన్ కుమార్, గద్వాల ఎస్‌బిఐ మేనేజర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



రుణమాఫీ వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్

# పీయూలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్..

**ఇంజనీరింగ్ ప్రాజెక్టులు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజెస్ మధ్య ఒప్పందం**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్ 20లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పాలమూరు విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్న పియు వైస్ ఛాన్సలర్ ప్రొ॥ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ వెల్లడించారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, ఇది గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువ విద్యార్థులు (బాలురు, బాలికలు, సాధారణ ప్రజానీకం) అవసరాలను తీర్చడానికి అవసరమైన అంతర్జాతీయ స్థాయి క్రీడా సౌకర్యాలను కలిగి ఉన్న తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎలైట్ స్పోర్ట్స్ పర్సన్‌గా మారడానికి వారికి శిక్షణ ఇచ్చేందుకు వారిలో క్రీడా సంస్కృతిని ఫిట్‌నెస్‌ని నింపే విధంగా పాలమూరు విశ్వవిద్యాలయం క్రీడలలో గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. కొంతమంది విద్యార్థులు దేశంతో పాటు రాష్ట్ర విశ్వవిద్యాలయ స్థాయిలకు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. అథ్లెటిక్స్ లో కూడా ఖేలో ఇండియా పథకంలో అవార్డులను సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రొ॥కె. గిరిజా మంగతాయారు రిజిస్ట్రార్ రవింద్రనాథ్‌మోతా, నారాయణ్‌నాయక్, డిజిఎం, ఇపిఐ, పియు కన్సల్టింగ్ ఇంజనీర్ జె. దేవిదాస్ పాల్గొన్నారు.



ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

# 4న దేవరకద్రకు మంత్రి హరీష్‌రావు రాక..

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** అక్టోబరు 4న మంత్రి హరీష్‌రావు దేవరకద్రకు వస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. దేవరకద్ర మండల పర్యటన సందర్భంగా దేవరకద్రకు వచ్చిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని వెల్లడించారు. ఆ రోజు దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం గత నెల 3న రూ.35కోట్లను మంజూరు చేసింది. దీనికి గాను దేవరకద్రలో ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండల నాయకులు, అధికారులతో కలసి స్థలాన్ని కూడ పరిశీలించారు.



మంత్రి హరీష్‌రావు

# అన్ని వర్గాలకు ప్రభుత్వ చేయూత..!

**అన్ని రకాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సహకారం**

**రూ.4016 ఆసరా ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**దివ్యాంగులైన 128 పిల్లలకు వీల్ చైర్స్, హియరింగ్, 270 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ చేసిన మంత్రి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రభుత్వ చేయూతనందిస్తూందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని దివ్యాంగులైన పిల్లలు 128 మందికి వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ తదితర ఉచిత ఉపకరణాల పంపిణీ, 270 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అందరూ ప్రేమను పెంచాలని, వారికి తల్లిదండ్రులు అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. అన్ని రకాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సహకారం ఉంటుందని, 4016 ఆసరా ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. చదువుకుంటున్న దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలతో ప్రోత్సాహం అందించడం జరుగుతుందని. చదువుకుంటున్న విద్యార్థులకు రూ.500 రవాణా భత్యం అందిస్తున్నామన్నారు. అవసరమైన విద్యార్థులకు వారానికి ఒకసారి ఫిజియోథెరపీ, ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి దివ్యాంగులకు విద్యాబోధన అందిస్తామన్నారు. దివ్యాంగుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు అని, వారికి మనందరం అభినందనలు తెలపాలన్నారు. దివ్యాంగులైన పిల్లలను కాలక్రమంలో మంచిగ అవుతుందన్నా ఆశా భావంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆడబిడ్డలు వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. కుట్టుమిషన్లతో జీవనోపాధి పొందాలని, గతం కన్నా కుట్లు, అల్లికల పనులకు ఆదరణ పెరిగిందన్నారు. అనేకమంది మహిళలు ఈ రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారని, ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్, గట్టు యాదవ్, వైస్ చైర్మన్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి.నిరంజన్ రెడ్డి



మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ చేస్తున్న మంత్రి

## రుణమాఫీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** శుక్రవారం మధ్యాహ్నం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకులను సందర్శించి రుణమాఫీ ప్రక్రియలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని అకౌంట్లను మాఫీ ప్రక్రియ పూర్తి చేశారు వాటి వివరాలను బ్యాంకు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌ను సందర్శించి ఇప్పటివరకు (మూడు వందల ఎనభై ఎనమిది అకౌంట్లు) 388 రుణమాఫీ చేయడం జరిగిందని, అందులో 66 అకౌంట్లకు సంబంధించిన వాటిలో కొందరు చనిపోవడం జరిగిందని అలాగే కొందరు మైగ్రేట్ అయ్యారని మరికొందరి వివరాలు సేకరించాల్సి ఉందని కలెక్టర్‌కు తెలిపారు. 388 అకౌంట్లకు మూడు కోట్ల 11 లక్షల రూపాయలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దామరగిద్ద మండల కేంద్రమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించి రుణమాఫీ ఎదుర్కొంటున్న సమస్యలపై బ్యాంకు మేనేజర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత ఉన్నట్లయితే రుణమాఫీ పూర్తి అయిన బ్యాంకుల సిబ్బందిని ఇక్కడికి నియమించుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకుని బ్యాంకు వారికి ఇబ్బంది కలగకుండా రైతులకు ముందుగానే సమాచారం అందించి వారు బ్యాంకుకు చేరుకుని రెనివల్ చేసుకునేటట్లు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారికి సూచించారు. దామరగిద్ద బ్రాంచ్‌లో 8 కోట్ల 80 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎల్‌డిఎం విజయకుమార్, బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:ఎమ్మెల్యే ఆల

**- దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రికి స్థలపరిశీలన**

**- డోకూర్‌లో అభివృద్దిపనులకు శంకుస్థాపన, హైమాక్స్‌లైట్లు ప్రారంభం**

**దేవరకద్ర, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గ్రామభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి స్థానిక పెద్దచెరువు వద్ద ఎమ్మెల్యే మండల నాయకులు, అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సామాన్య ప్రజానికానికి వైద్యాన్ని అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే దేవరకద్రలో 100 పడ కల ఆసుపత్రిని ఏర్పాటుచేస్తున్నామన్నారు. అలాగే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అహర్నిషలు పాటుపడు తుందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం పలు పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్‌ప్రభుత్వం చేసి చూపెట్టిందన్నారు. తాగు, సాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగుచర్యలు తీసుకొన్నదన్నారు. గతంలో తాగు, సాగునీటికి ప్రజలు పడరానిపాట్లు పడ్డారన్నారు. ఇప్పుడు ఆసమస్య తలెత్తె ప్రసక్తేలేదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన ధ్యేయమన్నారు.

**డోకూర్‌లో అభివృద్దిపనులకు శంకుస్థాపన, హైమాక్స్‌లైట్లు ప్రారంభం**

దేవరకద్ర మండలం డోకూర్‌లో శుక్రవారం రూ.20లక్షలతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భూమి పూజ చేశారు. అలాగే రూ.1.5లక్షలతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 83 మంది లబ్దిదారులకు రూ.83లక్షల 9వేల 628ల కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే ఆల లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నేరేందర్‌రెడ్డి, వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ డి.శివానంద్. వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్, జిల్లా మైనార్టీ సంక్షేమఅధికారి రవీంధ్రనాథ్, హౌసింగ్ ప్రాజెక్టు అధికారి భాస్కర్, యంపీడీఓ శ్రీనివాస్, తహాశీల్దార్ శ్రీనివాసులు, ఈఓ సీత్యానాయక్, సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, సక్కరి అంజనేయులు, పార్టీ దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, యంపీటీసీ తిరుపతయ్య్, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, కొండ భాస్కర్‌రెడ్డి, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, సయ్యద్ గౌస్, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష, దొబ్బలి అంజనేయులు, కొండ భాస్కర్‌రెడ్డి, మెడికల్ షాపు రాము, బీసు శ్రీనివాస్‌రెడ్డి, గణేశ్, యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, జకీ, రాధాకృష్ణల పాటు మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాలప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రికోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆల



డోకూర్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఈల



గ్రామస్థులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

# అలంపూర్ అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆదరించండి..!

**రూ.2 కోట్ల 12 లక్షలతో ఇటిక్యాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ**

**ఇటిక్యాల, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అలంపూర్ అభివృద్ధి కొరకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని ఆ నిధులతో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు సిసి రోడ్లు, ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు బిటి రోడ్లు వేయ డం జరుగుతుందని అలంపూర్‌లో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల లో ఆదరించాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ప్రజలకు వివరించారు. శుక్రవారం మండల కేంద్రంలో 2కోట్ల 12 లక్షల తో సిసి రోడ్డు, బిటి రోడ్డు పనులు చేపడుతుండగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం హాజరై పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మె ల్యే అబ్రహం మాట్లాడుతూ ఇటిక్యాల మండల కేంద్రం లో ఆర్‌అండ్‌బి రోడ్డు పనులు నిలిచిపోయి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండగా సంబంధితశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయి కొత్తరేట్ల ప్రకారం పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని రెండు కోట్ల 12 లక్షల రూపాయలతో పనులను చేపట్టేందుకు టెండర్ వేసి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారని పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్ట ర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా 20 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువ డుతుండగా ఇటీవల కొత్తగా ఏర్పడిన ఎర్రవల్లి మండలం అందులో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసు పత్రి ప్రారంభంకి సిద్ధంగా ఉందని అందులో నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల రోగులకు వైద్య సేవలు అందుతాయన్నారు. మండలంలో నెట్టెంపాడు ప్రాజెక్టు ప్యాకేజీ కింద పెండింగ్ పనులు ముందు కు సాగడం లేదని కాంట్రాక్టర్లు మధ్యలో వదిలేసి వెళ్లారని అలాగే పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మం జూరు చేయించి పనులను సకాలంలో పూర్తి చేయించి మండలంలోని రైతులకు 30వేల ఎకరాలకు సాగునీరందే విధంగా కృషి చేస్తానన్నారు. నియోజకవ ర్గంలో ఐదు ఎత్తిపోతలపథకం ద్వారా ఇప్పటికే 19వేలఎకరాలకు సాగునీరు అందుతుం దని అదేవిధంగా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పూర్తిచేసి మూడు రిజర్వాయర్లు పూర్త యితే 87500ల ఎకరాలకు సాగునీరంది అలంపూర్ కోనసీమగా మారుతుందన్నారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవు తుండగా ఇక్కడి పథకాలు గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో ఆ ప్రభుత్వాలు అమ లు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా పెద్దదిన్నె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, సల్వారెడ్డి లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు పైగా శివంపల్లి నుండి ఇటిక్యాల మండలం కార్యాలయం క్రాస్‌రోడ్డు వరకు బిటిరోడ్డును సకాలంలో పూర్తి చేసే విధంగా చూడాలని వారు ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోడ్డు పెండింగ్ పనులను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి బిటి రోడ్డు పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ఎమ్మెల్యేను అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవర్ధన్‌రెడ్డి, ఈదన్న, సుంకన్న, స్థానిక సర్పంచ్ సరోజమ్మ శ్రీనివాసులు, నాయకులు, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, యుగంధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రగౌడ్, వెంకటేష్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, రాగన్న, కృష్ణసాగర్, సూరి, ప్రభుదాసు, నడిపన్న, సోలన్న, దానం స్థానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు శ్రీనివాసులు, రాముడు, ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పాల్గొన్నారు.



బిటి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

## మంజూరైన ఇండ్లను గ్రౌండ్ చేయాలి..

**గృహలక్ష్మి పథకంపై కలెక్టర్ జి.రవినాయక్ సమీక్ష**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లతో క్యాంపు కార్యాలయం నుండి వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో గృహలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల చొప్పున 9 వేల గృహాలు కేటాయించింది. వీటిలో 2424 గృహాలకు మంజూరై సైతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీటిలో 2226 వ్యక్తిగత ఉత్తర్వులు సైతం జనరేట్ చేయడం జరిగిందని, వీటన్నింటిని ఆయా మండలాలలో ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. వ్యక్తిగత ఉత్తర్వులు ఇచ్చిన ఇండ్ల లబ్దిదారుల వివరాలన్నింటిని సేకరించి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. గృహలక్ష్మి పథకంకింద మంజూరైన వాటన్నింటికి మార్క్ అవుట్ ఇచ్చి గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని పంచా యతీరాజ్ ఏఈలు, ఎంపిడిఓలను ఆదేశించారు. గృహ నిర్మాణశాఖ ఈఈ వైద్యం భాస్కర్, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఏఈలు విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## రాజ్ బోడ పై బిఎస్పి నాయకుల ఫిర్యాదు

**పానగల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వాక్యాలు చేసిన ఎన్.ఆర్ఐ.రాజ్ బోడాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ...స్థానిక పోటీస్ స్టేషన్లో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ నౌసోల్ల గోపాల్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు ఫిర్యాదు ప్రతిని స్థానిక ఎస్సై వేణుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎలాంటి ఆధారాలు లేకుండా బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై రాజ్ బోడా చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే రాజ్ బోడా బేషరతుగా ప్రవీణ్ కుమార్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ బోడా పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మండల కమిటీ నుండి డిమాం డ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పాన్ గల్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ నౌసోల్ల అనిల్, అధ్యక్షుడు అంజి, శివ, కరుణాకర్, హరి వినోద్, పాల్గొన్నారు.




## విద్యుత్ కార్యాలయాన్ని తరలించొద్దు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని ఊరు బయటకు తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఆపాలని అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని తరలించొద్దని ప్రజల తరుపున అధికారులను విజ్ఞప్తి చేశామన్నారు. విజ్ఞప్తి మేరకు తహశీల్దార్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. విద్యుత్ కార్యాలయం దూరపు ప్రాంతానికి తరలింపు చర్యలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ మంత్రి నిరంజన్ రెడ్డిలు ఆపాలని కోరారు.

## నేషనల్ లెవల్ జూనియర్ ఫుట్ బాల్ జట్టుకు పెబ్బేరు యువకుడు

**పెబ్బేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్ లో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్న నేషనల్ లెవల్ జూనియర్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్‌కు పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన పరమేశ్వర్ ఎంపికైనట్లు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణకుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఒక్క క్రీడాకారుడే ఎంపికయ్యాడని అది కూడా మన పెబ్బేరు యువకుడే ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ ను ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఫుట్ బాల్ సంఘం జిల్లా సెక్రెటరీ నందమల్ల తిరుపతి, కోశాధికారి అప్సర్, కోచ్‌లు, పీడీలు రాజేందర్, నాగరాజు తదితరులు అభినందలు తెలిపారు.


పరమేశ్వర్

## ఖిల్లాలో ఘనంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమం..

**ఖిల్లా ఘనాపురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఖిల్లా ఘనాపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమం మీద స్థానిక గ్రామ మహిళా సంఘాల వారితో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి దాదాపు 95 మందికి ప్రత్యేక బహుమతిగా చీ రలు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి శ్రీ రామ మహిళా సంఘము తరపున లక్ష్మి, రాజే శ్వరి అనిత వీరికి మొదటి బహుమతిగా 3000 వేలు మూడవ బహుమతిగా మండల వికలాంగుల సంఘము తరపున నాగేంద్రమ్మ, చెన్నమ్మ వీరికి (1000) వెయ్యి సర్పంచ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా మహిళా సంఘము జిల్లా అధికారి డీపీమ్ మండల డెవల ప్మెంట్ అధికారి ఎంపిడిఓ విజయ్ కుమార్ మండల మహిళా సమైక్య అధికారి ఏపీఎం గ్రామ కార్యదర్శి రవితేజా రెడ్డి, మహిళా మణులకు లోన్స్ ఇచ్చే బ్యాంక్ అధికారులు, ఉపసర్పంచ్ యాదగిరి వార్డు సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.




## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్


**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త :** ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. త్వరలో రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నందున పనులు వేగవంతగా పూర్తి చేయాలని సూపరిం డెంట్ ఇంజనీర్ రాధాకృష్ణమూర్తి కి ఆదేశించారు. కలెక్టర్ వెంట సూపర్ ఇండెంట్ రాధాకృష్ణమూర్తి, డి.ఈ.ఈ నాగేశ్వరరావు, ఏఈ కృష్ణయ్య, కాంట్రాక్టర్, డి ఎం ఓ స్వరణ్ సింగ్, మార్కెట్ సెక్రెటరీ లక్ష్మయ్య తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మోతిఘనపూర్‌లో కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరికలు**

**బాలానగర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక నిరంతరం బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని సూచించారు.




## కోయిల్‌సాగర్‌లో 31.3 పీట్లకు చేరిన నీటిమట్టం..

**- కోయిల్‌సాగర్‌వైపు కృష్ణమ్మ పరుగులు**

**- ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా**

**- 1.2 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లు తెరిచే అవకాశం**

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** జిల్లా లోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రా జెక్టులో శుక్రవారం నీటిమట్టం 31.3ఫీట్లకు చేరింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా కనిపిస్తుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని కూడ సరఫరా చేస్తున్నారు. వర్షాలు కురవడం మళ్ళీప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 15 రోజుల క్రితమే దాటిపోయింది. దీంతో ప్రాజెక్టు వద్ద సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు..నీటి అలలు...ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థామత 32.5 ఫీట్లు. ఇంకా 1.2 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్ కుజలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.



## ఉత్తమ పంచాయతీల స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలి..

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికారుల సమన్వయంతో పనిచేస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023లో ఎంపికైన 15 ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలను శుక్రవారం అందజేసి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మానించారు. అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీల స్ఫూర్తితో మిగిలిన గ్రామాల్లో అన్ని విధాల అభివృద్ధి చేపట్టాలన్నారు. జిల్లాలోని 461 పంచాయతీల్లో మూడు విభాగాల్లో పురస్కారాలకు గ్రామాలను ఎంపిక చేశారని చెప్పారు. 2వేల లోపు, 2వేల నుంచి 5వేలు, 5వేల కన్న ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీల్లో పారిశుధ్యం, ఘన ద్రవ వ్యర్థాల సేకరణ, ఓడీఎఫ్ ప్లస్ విభాగాల్లో సాధించిన ప్రగతి ఆధారంగా పురస్కారాలు అందజేసినట్లు ఆయన వివరించారు. జిల్లాలో 15 గ్రామ పంచాయతీలు అవార్డులు సాధించడం సంతోషంగా ఉందని, అందుకు కృషి చేసిన సర్పంచ్‌లు, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలాభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక పాత్ర అని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి స్వచ్ఛతా సేవ గోడ పత్రికలను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. 15 గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి నర్సింగ్‌రావు, 15 గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్


ఉత్తమ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులను సన్మానిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్ర నామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


వాసవిమాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## కృష్ణానది పక్కనే ఉన్న మంచినీళ్లు కరువాయె..!

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్**

**మాగనూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వసతి గృహాన్ని ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్‌కుమార్ సందర్శించారు. ఈసందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ మాట్లాడుతూ తెలంగాణకే రెండో జీవనది అయిన కృష్ణానది కూడా నారాయణపేట జిల్లా నుండి ప్రారంభమైతది కాని కూతవేటు దూరంలో ఉన్న మాగనూరు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్‌లో విద్యార్థులకు మంచి నీళ్లు మాత్రం దొరకని పరిస్థితి. కృష్ణానది ప్రవాహానికి కేవలం 10 కి.మీ. దూరంలో ఉన్నాసరే విద్యార్థులకు మాత్రం మిషన్ భగీరథ నీళ్లు మాగ్రం దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు మంచినీటి సదుపాయం లేక ఉప్పునీరే దిక్కవడంతో విద్యార్థులు జీర్ణసంబంధిత, అనేక చర్మ వ్యాధులకు గురవుతున్నారన్నారు. వసతిగృహం పేరుకు మాత్రమే భవనం ఉన్నట్లు ఉంది కాని ఇప్పటివరకు ప్రహరీగోడ లేక వానాకా లంలో పక్కనే ఉన్నపంట పొలంలో నుండి వృధానీరు హాస్టల్‌లోకి వస్తుంది. ఆ నీరు పోవడానికి కూడా మురికి కాలువ లేనందున వసతిగృహం ప్రాంగణంలో అలాగే నిలవడంతో వివిధ క్రిములు విష పురుగులకు ఆశ్రయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిలో ఉండే కీటకాలు, దోమలు, పాముల వలన ఆరోగ్యపరంగా కూడ భయాందోళనకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉంటున్నారు. చదువుకోవడానికి సొంత ఊర్లనుండి వసతి గృహంలో ఉండి సమయానికి పాఠశాలకు వెళ్లి మంచి విద్య అందితే మంచి భవిష్యత్తు ఉంటుందని వసతి గృహంలో ఉండి చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఎలాంటి మౌలి వస్తువులు ఏర్పాటు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎబివిపి నాయకులు వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు.


మాగనూరులోని ఎస్సీ, ఎస్టీ వసతి గృహం

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి...

**- ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్ చదివే అవకాశాన్ని అనర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు సూచించారు. శుక్రవారం ఆయన పోస్టర్లను ఆవిష్కరించడమే కాకుండా నాగర్‌కర్నూల్ పట్టంలోని వివిధ దుకాణాలు, కూరగాయలు దుకాణాల్లో పనిచేస్తున్న నిరక్షరాస్యులైన ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన వారు కాకుండా ఉన్నత చదువుపై ఆసక్తి ఉన్న వారు ప్రవేశాలు పొందాలన్నారు. 14 ఏళ్ల నిండితే 10వ తరగతి, 15వ ఏళ్ల నిండితే ఇంటర్‌లో చేరవచ్చునన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన ఓపెన్ స్కూల్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ కారణాలతో బడి మానేసిన, బడికి వెళ్లని వారు ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ విధానం ప్రవేశ పెట్టిందన్నారు. ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌కు అవకాశం ఉందన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్ణీత అపరాధ రుసుంతో ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగాలు తమ పదోన్నతులకై ఇంటర్ పూర్తి చేసుకోవాలని, చదువుకు దూరమైన ప్రతి క్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.


ఓపెన్ స్కూల్ విధానంపై అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ నాగరాజు

## సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలపై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మండలంలో జాజాపూర్, అప్పక్‌పల్లి, బొమ్మన్‌పాడు, కోటకొండ, అభంగాపూర్, బండగొండు మొదలగు సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మద్దూరు మండలంలో మన్నాపూర్, నిడ్జింత, రెనివట్ల సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల దగ్గర టాయిలెట్స్, ప్రహరీగోడ, కరెంట్ వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ లేకుంటే నోట్ చేసుకుని పై అధికారులకు తెలిపి వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని రెవెన్యూ, గ్రామ అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాల్లో తప్పకుండా సిఆర్పీఎఫ్ పోలీస్ బలగాలను మోహరించడం జరుగుతుందని సమస్యాత్మక గ్రామాలపై పోలీసు అధికారుల పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఇంతకు ముందు ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామం, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీతో పాటు సిఐలు రవిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్, ఎస్సైలు జయప్రసాద్, శ్రీనయ్య, రెవెన్యూ అధికారులు, గ్రామపెద్దలు, అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.


సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు

## విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు:మాజీ ఎంపిపి శాంతిరంగ్యానాయక్

**మహ్మదాబాద్, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** విద్యతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపిపి శాంతి రంగ్యానాయక్ అన్నారు. మహ్మదాబాద్ మండలం మారుమల ముందలి తండా గ్రామ పం చాయతీ నార్యానాయక్ కుమారుడు వి.రమేష్ ఎంబిబిఎస్ సీటు వికరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సాధించాడు. శుక్రవారం మాజీ ఎంపిపి శాంతిరంగ్యానాయక్ రమేష్ నాయక్‌ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఎంతోమంది విద్యార్థులు తమకు ఆర్థిక సహాయం లేకుండానే తమ తల్లిదండ్రుల ఆశయం నెరవేరుస్తూ విద్యలో ఉన్నతంగా రాణించడం అభినందనీయమని విద్య ఉంటే దేన్నైనా సాధించవచ్చని తెలిపారు. తండా యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

## ఉత్తమ అథ్లెట్‌గా పార్వతి..

**మక్తల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ఈనెల 16న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన మొదటి ఖేలో ఇండియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలో లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు 4 బంగారు పతకాలు, 3 సిల్వర్ పతకాలు సాధించినట్లు కోచ్ జగదీశ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులలో పి. పార్వతి 50 మీటర్లు, 100 మీటర్లు, సిల్వర్ మెడల్, రాజేశ్వరి 400 మీటర్లు వీరందరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విష్ణు లాంగ్‌జంప్ గోల్డ్ మెడల్ (పభుత్వ ఉన్నత పాఠశాల) సాధించారు. ఉత్తమ అథ్లెట్‌గా పి. పార్వతి రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. వీరందరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ఎమ్మెల్యే ఆలకు గద్దేగూడెం గ్రామస్థుల సన్మానం

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి గద్దేగూడెం గ్రామస్థుల ఘనంగా సన్మానించారు. గద్దేగూడెం నుండి కోటకద్ర వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.2కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో ఆ గ్రామస్థులు ఎమ్మెల్యే ఆలను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యంపీపీ కుర్వ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డిలకు కూడ వారు ఘనంగా సన్మాపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుప్రసాద్, గణేశ్, మాధవులు, రాజు తదితర గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కౌకుంట్లలో డీసీసీ అధ్యక్షుడి పూజలు

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఆయా వినాయక మండపాలలో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల వద్ద డీసీసీ అధ్యక్షుడికి ప్రసాదాలను అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో కూడ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా మధుసూధన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, రాఘవేంధ్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ఎరాలో యునాని వైద్యశిబిరం..!!

**భూత్పూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని న్యూఎరా హై స్కూల్‌లో భూత్పూర్ వైద్య, ఆరోగ్యశాఖ అనుబందంగా ఉండే యునాని విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యునాని వైద్యశిబిరం నిర్వహించారు. యునాని వైద్యనిపుణులు డాక్టర్ జహీరొద్దిన్ బాల బాలికలు, ఉపధ్యాయులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ భరద్వాజ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం..



**నవాబ్‌పేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** దొడ్డిపల్లి సర్పంచ్ తండ్రి సాయిలు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి కూచూర్‌లో కమ్మరి చంద్రకళ మరణించడంతో వారి కు టుంబాన్ని కూడా పరా మర్శించి చంద్రకళకు ఇద్దరు పిల్లలు ఉండడంతో వాళ్లను పై చదువులు చదివించి వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సార్ ప్లీజ్... ఒక సెల్ఫీ

**దోకూర్‌లో ఎమ్మెల్యేతో సెల్ఫీ దిగిన మహిళలు**

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం దోకూర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కొంత మంది మహిళలు సెల్ఫీలు దిగి తమ సరదా తీర్చుకొన్నారు. దోకూర్ లో జరుగు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఆల హాజరయ్యారు. దీంతో గ్రామానికి చెందిన కొంత మంది మహిళలు సరదాగా తమతో సెల్ఫీ దిగుతామని ఎమ్మెల్యేను అడిగారు. దీనికి ఎమ్మెల్యే ఒప్పుకోవడంతో ఎమ్మెల్యేతో ఆ మహిళలు సెల్ఫీలు దిగి సంబర పడ్డారు.



## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ




రికార్డులను తనిఖీ చేస్తున్న వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**పానగల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ చేరుకుని రికార్డులను తనిఖీ చేశారు. గతంలో జరిగిన క్రైమ్ వివరాలకు సంబంధించిన రికార్డులు కూడా ఆమె తనకి చేశారు గ్రామాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు అలాగే గ్రామాలలో సీసీ కెమెరాలు పనితీరు పై ఆరా తీశారు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు పట్ల గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించాల్సిందిగాఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గణేష్ పూజలో పాల్గొన్న షేక్ జహంగీర్



**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 31వ వార్డులో పలు వినాయక మండపాలను శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయుడు షేక్ జహంగీర్ పాల్గొన్నారు. అనంతరం యువజన సంఘం నాయకులు ఆయనను శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి



**పానగల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల మండప నిర్వహకులు నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని పానగల్ ఎస్సై వేణు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు అంతకుముందు మండలంలోని ఆయా గ్రామాల చెరువులను పరిశీలించారు. మండల కేంద్రంలోని పోలికి చెరువు తో పాటు మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలోని గుండ్ల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వినాయక మడప నిర్వాహకులు ముందస్తుగా తమకు సమాచారం అందించి నిమజ్జనం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు. ప్రతిఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కాటారం గ్రామానికి చెందిన గొల్ల హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజునాయక్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తక్షణమే ఐదువేల రూపాయలు పంపగా స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజనాయక్ మృతుని స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తూ కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. వీరితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు కొండన్న, నాయకులు కృష్ణయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ అందజేసిన జడ్పీటిసి



పెన్షన్ అందజేస్తున్న జడ్పీటిసిరాజశేఖర్‌రెడ్డి

**అడ్డాకుల, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆర్థికంగా, శారీరకంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాంకేతిక ఇతర కారణాల చేత ప్రభుత్వ పెన్షన్ అందని మూడు కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారికి గత 11 నెలలుగా ప్రతినెలా సొంత డబ్బులతో ఆసరా పెన్షన్ రూపంలో ఇచ్చి ఆదుకుంటున్న జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి ఈ నెల స్వర్గీయ జావిద్ భార్య షాహిన్‌బేగంకు రూ. 2 వేలు, నామాల ఉత్తన్న భర్త పద్మ కుమారుడు కురుమూర్తి 2 వేలు, ఉప్పరి రామచంద్రయ్యకు రూ. 3 వేలు ప్రతినెల ప్రభుత్వ పెన్షన్ వచ్చే వరకు తన సొంత డబ్బులతో ఆసరా పెన్షన్ రూపంలో సెప్టెంబర్ నెల పెన్షన్ డబ్బులు సమకూర్చగా స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దరి చంద్రమోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజాగోరి, బిఆర్ఎస్ పార్టీ అడ్డాకుల టౌన్ అధ్యక్షులు డి. శ్రీనివాస్‌యాదవ్, గ్రామ రైతు కో ఆర్డినేటర్ బొడ్డు రమేష్, మండల యూత్ ప్రెసిడెంట్ ఎల్సరి బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు వెంకటయ్యగౌడ్, కిన్నెర దానియేలు, చిన్నయాదవ్, టంకర శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 5ఫోన్లు రికవరీ..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులు మరో ఐదు ఫోన్లను రికవరీ చేశారు. మహబూబ్‌నగర్ టూ టౌన్ పరిధిలో ఐదుమంది బాధితులకు ఫోన్లను పోలీసులు అందజేశారు. ఈసందర్భంగా 2టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోను పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సదరు ఫిర్యాదు నెంబర్‌ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో అందజేయాలన్నారు. ఇప్పటికే చాలా వరకు ఫోన్లను రికవరీ చేశామన్నారు.




సెలఫోన్ అందుకున్న బాధితులతో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలు మెరుగుపరచడం జరుగుతుంది. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో ఫ్లోరింగ్, విద్యార్థులకు సరిపడా తరగతి గదుల ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. పాఠశాలలో ప్రహరీగోడను నిర్మించాలని అలాగే పాఠశాలకు వాచ్‌మెన్‌ను నియమించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులుకు సూచించారు. పాఠశాల ఆవరణలో గ్రాస్‌ను ఏర్పాటు చేసి మొక్కలను నాటాలని, పనులకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తాలో గల మానవ వనరుల శిక్షణ హాల్‌లో లీడ్ బ్యాంక్ ఎల్‌డిఎం విజయ్‌కుమార్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌డిఎం మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై మాట్లాడి విద్యార్థులకు మహిళలకు, యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్బీఐ మేనేజర్ ముఖ్య అతిథి దెబోజిత్ బర్వా మాట్లాడుతూ ముఖ్యంగా సైబర్ నేరాల గురించి మీ ఫోన్‌కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటిపి, ఎటిఎం పిన్ నంబర్ తదితర వ్యక్తిగత సమాచారం వివరాలు తెలుపరాదని అవగాహన కల్పించారు. ఆర్బీఐ అసిస్టెంట్ మేనేజర్‌లు కలిముద్దిన్, సిద్ధార్థలు మాట్లాడుతూ డబ్బును ఏ విధంగా అవసరాన్ని బట్టి వాడుకోవాలో తెలిపారు. కారనక్రమంలో విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మల్లేష్, శశిధర్, రవికుమార్, శాంతలు బ్యాంకులలో ఇన్సూరెన్స్ సదుపాయాల గురించి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



అక్షరాస్యతపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఎన్‌ఆర్‌ఐపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తప్పుడు వ్యాఖ్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- బీఎస్పీ మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య

**చిన్నంబావి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై దళిత జాతి ద్రోహులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎన్ఆర్ఐ రాజ్ బోద పై శుక్రవారం చిన్నంబావి పోలీస్ స్టేషన్ లో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఆధ్వర్యంలో ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డిని కలిసి రాజ్ బొండా పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు కురుమయ్య, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పరిమళ్ల ప్రకాష్ లు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా బీఎస్పీ ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే రాజ్ బోడా బేషరతుగా ప్రవీణ్ కుమార్‌కు క్షమాపణ చెప్పారని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో 90 శాతం బడుగు వర్గాల ప్రతినిధిగా ఉండి వారి గొంతుకగా పోరాడుతున్న ఏకైక నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడిపై దళిత జాతి ద్రోహులంటూ మాట్లాడటం నిజంగా హాస్యాస్పదం అని అన్నారు. ఉమ్మడి మండల ఇన్చార్జి కేతపాగ సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్ బొద అనే వ్యక్తి ప్రవీణ్ కుమార్ కాలి గోటికి కూడా సరిపోడని, గొప్ప నాయకుని పై ఇష్టం ఒచ్చినట్టు మాట్లాడితే రానున్న రోజుల్లో బహుజనలు ఏకమై ఈ అగ్రవర్ణ పార్టీలో ఉన్న చెంచాలను తన్ని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. 26 సంవత్సరాల సివిల్ సర్వీసులో ఒక్క ఆరోపణ, మచ్చ లేని నాయకుడు ప్రవీణ్ కుమార్ అని అన్నారు అలాంటి నాయకుడి పై ఈ అగ్ర వర్ణాల పార్టీల ప్రతినిధుల మద్దతుతోనే ఈ విదమైనటువంటి వాఖ్యలు చేస్తున్నారని ఈ విధమైనటువంటి వారిని తెలంగాణ సమాజం గమనిస్తుందని రాబోయే రోజుల్లో ఈ పార్టీలకు ఈ చెంచాలకు పుట్టగతులు లేకుండా ప్రజలనే చైతన్యం పరుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి పవన్, ఉపాధ్యక్షుడు బాను, కోశాధికారి రామకృష్ణ, బండారివెంకటేష్, ఉదయ్, రామకృష్ణ, బాలకృష్ణ పాల్గొన్నారు.



చిన్నంబావి ఎస్ఐకి కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## మహిళా రిజర్వేషన్లలో ఓబిసి కోటా ఇవ్వాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా బిసి సమాజ్ కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** చట్ట సభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర మంత్రివర్గం ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ మహిళా బిల్లులో ఓబిసి కోటా నిర్ణయించి అమలు చేసేలా కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మాణంలో ఈ అంశాన్ని స్పష్టంగా పొందుపరిచి అమలయ్యే విధంగా కృషి చేయాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా దామాషా లెక్కల ప్రకారం ఖచ్చితంగా ఓబిసి కోటాలో మహిళా రిజర్వేషన్లు ఉండాలని వీలైనంత తొందరగా బిల్లును అమలుపరిచి మహిళలను చట్టసభల్లో గౌరవ ప్రదంగా ఉండేలా కృషి చేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 14 నియోజకవర్గాల్లో ఏడు నియోజకవర్గాల్లో మాత్రమే మహిళలకు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం దక్కింది. మిగతా ఏడు నియోజకవర్గాల్లోనూ ఒక్కరికి కూడా ఇప్పటివరకు అవకాశం రాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎనిమిది మంది మాత్రమే మహిళలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. లోక్‌సభలో జరిగిన ఎన్నికల్లో ఒక్కసారి కూడామహిళా అభ్యర్థి గెలుపొందలేదు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ కో కన్వీనర్ సత్యంసాగర్ ముదిరాజ్, సంఘం సీనియర్ నాయకులు జి.ఆశన్న ముదిరాజ్, బిసి సమాజ్ సభ్యుడు విశ్వనాథం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్

## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి

**మక్తల్, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గత 12 రోజుల నుండి అంగన్‌వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. వారికి మద్దతుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం గ్రాట్యుటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంగన్‌వాడిలకు ఒక ఆడబిడ్డగా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. త్వరలోనే టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు అంగన్‌వాడిలకు మద్దతుగా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిఐటియు నాయకులు వెంకట్రామిరెడ్డి, గోవింద్‌రాజ్, కాంగ్రెస్ నాయకులు కొత్తకోట సిద్ధార్థరెడ్డి, రవిందర్, సంగంబండ సిద్దార్థరెడ్డి, భీమేష్, విష్ణు, వేణుగోపాల్, నరేష్, సురెందర్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడిలకు మద్దతు తెలుపుతున్న సీతాదయాకర్‌రెడ్డి

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### -బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని గచ్చుబావిచౌరస్తాలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, ఎస్ఐ రమేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలంతా పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు గణనాథుడిని పూజించాలని, ఈ యేడాది పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో మెలుగాలని వేడుకున్నారు. అనంతరం భక్తులకు పంబల్ల సుధాకర్ మరియు బ్రదర్స్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బృంగి ఆనంద్‌కుమార్, ఎస్ఐ రమేష్‌లతో పాటు పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు చిన్న రాంరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 28వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలియజేస్తూ సమ్మె నోటీసును ఎంఈఓ కార్యాలయ అధికారికి అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు నెలకు రూ.1000ల గౌరవ వేతనం ఇస్తున్నారని, వేతనం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి ప్రకటించడం తప్ప ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. జీవో నెం.8 ప్రకారం పెంచిన రూ.2వేల జీతం ఏరియర్స్‌తో సహా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో శాంతమ్మ, టి.నిర్మల, ఎం.భారతమ్మ, అనురాధ, పి.నిర్మల, కమలమ్మ, కాశమ్మ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని సుభాష్‌నగర్ కాలనికి చెందిన నెలవెట్ల రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అందించిన రూ.3వేల ఆర్థిక సహాయాన్ని భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, నాయకులు సురేష్, యాదగిరి, కరెంట్ రాజు, శ్రీనివాసులు, గురు ప్రసాద్‌లు అందించారు.

## నిత్యపూజలందుకుంటున్న గణపయ్యలు

### -జలప్రవేశానికి సిద్ధమౌతోన్న వినాయకులు



**భూత్పూర్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** పార్వతిదేవి అభీష్ట, ముద్దుల తనయుడు వినాయకుడు గడిచిన ఐదు రోజులుగా నిత్యపూజలందుకుంటున్నాడు. విభిన్న రూపాలలో కొలువుదీరిన వినాయకులు అనునిత్యం తీరొక్క పువ్వుతో, రోజొక నైవేద్యాలతో, ప్రత్యేకపూజలందుకుంటున్నాడు. విగ్రహ ప్రతిష్టలు చేసిన నిర్వహకులు, భక్తులు మండపాలను కన్నులపండువగా, మిరుమిట్లుగొలిపే విద్యుత్ కాంతులతో బాజాభజంత్రీలు, డీజే సౌండ్‌లతో ఆయా మండపాలు మారుమోగుతున్నాయి. భక్తుల కోలాటాలు, మహిళల బొడ్డెమ్మలు, బాలబాలికల ఆటపాటలనడుమ గణేశుడు ఆనందపరవశంలో మునిగి తేలుతున్నాడు. భూత్పూర్‌లోనిపదోవార్డులో, శివాలయంసన్నిధిలో, ఎస్సీ కాలనీలో, ఇందిరానగర్‌కాలనీలో, బీసీకాలనీలో, ఎస్సీ కాలనీ తిలక్‌యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో విభిన్న రూపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. గణేశుని కొంత మంది మూడ్రోజులు, ఐదు రోజులు, తొమ్మిదిరోజులు, 11రోజులు, 21రోజులు 30రోజులు, 41రోజుల పాటుమండలపాలలో అలరించినలంభో దరుడు శనివారం జలప్రవేశం(నిమజ్జనం)చేయనున్నారు. భారీ ఊరేగింపులతోబాజా భజంత్రీలు, డీజే సౌండ్లతో ఊరేగించి చెర్వులు, తటాకాలలో నిమజ్జనం చేస్తారు.

## గణపయ్యలను దర్శించుకున్న ఎమ్మెల్యే



విద్యానగర్‌లో కాలనీ మండపం వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** వాడ వాడలో కొలువుదీరిన గణనాథుడు నిత్యం పూజలు అందుకుంటున్నాడు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ పలు వార్డుల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం గణపయ్యలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యానగర్ కాలనీలో మహాబలి యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రికెట్ పోటీలు, వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించారు. నిమజ్జనం ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, పాలాది రామ్మోహన్, వినోద్, గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన గణనాథులు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. శుక్రవారం 5వ రోజు పూజలు అందుకున్న గణనా థుడు నిమజ్జనానికి తరలినారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నాలుగో వార్డులో ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జ నోత్సవం వైభవంగా జరిగింది. చిన్నారుల కోలాటం, భజన కీర్తనలు, మంగళ వాయిద్యాల నడుమ శోభాయాత్ర జరిగింది.

**పూజలందుకుంటున్న గణనాథుడు:** మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం 5వ రోజు పూజలందుకుంటున్నాడు. గణనాథుడు వినాయక ప్రతిమల ముందు వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలలో యువక మండలి, స్థానిక ఆలయాలలో గణేష్ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలతో గ్రామాలు సందడిగా మారాయి. వినాయక మండపాల వద్ద నిబంధనల మేరకు నిర్వాహకులు నడుచుకోవాలని పోలీస్‌శాఖ సూచిస్తున్నారు. వినాయక నిమజ్జనంలో డిజె సౌండ్స్‌కు అనుమతి లేదని పోలీసులు తెలిపారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఆచారి



బాధితుడిని పరామర్శిస్తున్న తల్లోజు ఆచారి

**వెల్దండ, సెప్టెంబర్22 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన దేశమోని పర్వతాలు శుక్రవారం ఇంటి పనుల్లో భాగంగా సజ్జల మీద నుంచి ప్రమాదవశాత్తు క్రింద పడి గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం మండల పరిధిలోని యెన్నమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ఆసుపత్రికి వెళ్లి ఆచారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట నాయకులు జూలూరు బాలస్వామి, మహేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన రైతులు

**వెల్దండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని డిండి–నార్లాపూర్ కాలువలో భాగంగా భైరాపూర్, అజిలాపూర్ గ్రామాల్లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని కోరుతూ శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును నాయకులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. త్వరితగతిన నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు ఎండీ.సర్దార్, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెను కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దీక్ష శిబిరాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రూ.26వేల వేతనం, సుప్రీంకోర్టు నిర్ణయించినటువంటి గ్రాట్యుటీ అందించాలన్నారు. ఇతరఅన్ని సదుపాయాలు కల్పించాల న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాం త్‌రెడ్డి, పాండు, గోపాల్, సైదులు, భరత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బండి సుదర్శన్, అరవింద గౌడ్, చంద్రశేఖర్, శ్రీను, జానకమ్మ, పద్మ, శోభవతి, అలివేలు, చంద్రకళ, అనసూయ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్ఐ



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** వనపర్తి పరిధిలోని తూముకుంట గ్రామంలో ఎస్సై రవి ప్రకాష్ తమ పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా వాగు నడునండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నట్లుగా ఎస్సై రవి ప్రకాష్ తెలిపారు. తూముకుంట వాగు నుండి ఇతర గ్రామాలకు అనుమతులు లేకుండా వాగు నుండి ఇసుకను తరలిస్తే వాల్టా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ట్రాక్టర్ల యజమాన్యానికి హెచ్చరించారు. తూముకుంట వాగు నుండి తొమ్మిది ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై రవి ప్రకాష్ తెలిపారు. ఎస్సై రవి ప్రకాష్ ని వివరణ కోరగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లలో 7 ట్రాక్టర్లకు ఆఫ్ పర్మిషన్ ఉందని ఎస్ఐ రవి ప్రకాష్ తెలిపారు. వాగులో ఎలాంటి పర్మిషన్లు చూపినందువలన పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. తరలించిన ట్రాక్టర్లు మొత్తం 9 ట్రాక్టర్లనుల్లో పర్మిషన్స్ ఉన్నటువంటి ట్రాక్టర్లను వదిలేసి పర్మిషన్ లేని ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రుణాల పునరుద్ధరణ వేగవంతం చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ జి రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ స్థానంలో రైతులకు ఇచ్చే రుణాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం నుంచి పంట రుణాల మాఫీ, రుణాల పునరుద్ధరణ, కొత్త రుణాల మంజూరు, ఎరువుల సరఫరా పై వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంట రుణమాఫీ పొందిన రైతులందరికీ ఈనెలాఖరుకు వరకు అంతే మొత్తంలో రుణాలన్నిటికీ రెన్యూవల్ చేయాలని, రుణాల పెండెన్సీ ఎక్కువగా ఉన్న బ్యాంకుల్లో అందుకుగల కారణాలను ఆయా బ్యాంక్ మేనేజర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నాలుగో శనివారం కూడా పని చేసేందుకు ముదుకు వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్లను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఎరువుల సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ఎరువుల సరఫరా చేయాలన్నారు. సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఎల్‌డీఎం కాల్వ భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని సుభాష్‌నగర్ కాలనికి చెందిన నెలవెట్ల రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అందించిన రూ.3వేల ఆర్థిక సహాయాన్ని భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, నాయకులు సురేష్, యాదగిరి, కరెంట్ రాజు, శ్రీనివాసులు, గురు ప్రసాద్‌లు అందించారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్ చదివే అవకాశాన్ని అనర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు సూచించారు. శుక్రవారం ఆయన పోస్టర్లను ఆవిష్కరించడమే కాకుండా నాగర్‌కర్నూల్ పట్టంలోని వివిధ దుకాణాలు, కూరగాయలు దుకాణాల్లో పనిచేస్తున్న నిరక్షరాస్యులైన ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన వారు కాకుండా ఉన్నత చదువుపై ఆసక్తి ఉన్న వారు ప్రవేశాలు పొందాలన్నారు. 14 ఏళ్లు నిండితే 10వ తరగతి, 15వ ఏళ్లు నిండితే ఇంటర్‌లో చేరవచ్చునన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన ఓపెన్ స్కూల్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ కారణాల తో బడి మానేసిన, బడికి వెళ్లని వారు ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ విధానం ప్రవేశ పెట్టిందన్నారు. ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌కు అవకాశం ఉందన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్ణీత అపరాధ రుసుంతో ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగాలు తమ పదోన్నతులకై ఇంటర్ పూర్తి చేసుకోవాలని, చదువుకు దూరమైన ప్రతి క్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవాబ్‌పేట, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** దొడ్డిపల్లి సర్పంచ్ తండ్రి సాయిలు మరణించడంతో వారి కుటుంబా న్ని పరామర్శించిన జ డ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి కూచూర్‌లో కమ్మరి చంద్రకళ మర ణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరా మర్శించి చంద్రకళకు ఇద్దరు పిల్లలు ఉండడంతో వాళ్లను పై చదువులు చదివించి వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తికి అద్భుతమైన ఐటీ టవర్

- మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట.. వనపర్తికి దాదాపు రూ.200 కోట్లు
- మరోసారి గెలిపిస్తే వనపర్తికి బలమైన భవిష్యత్‌కు పునాది వేస్తాను
- 29న కేటీఆర్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం
- మీడియా సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి.నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** రూ.10 కోట్లతో వనపర్తికి అద్భుతమైన ఐటీ టవర్ నిర్మాణానికి త్వరలో జీఓ వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తికి దాదాపు రూ.200 కోట్లు, ఈ మధ్యకాలంలోనే బ్రిడ్జిలు, రహదారులు, భవనాలకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. కందకం, డబల్ బెడ్రూం ఇండ్లు, ఓల్డ్ హాస్టళ్ల పునరుద్ధరణ తదితర వనపర్తి పట్టణాభివృద్ధి కోసం రూ.5 కోట్లు మంజూరయ్యాయని, పెబ్బేరు సంత అభివృద్ధి కోసం ఈ నిధులు వినియోగిస్తామని పేర్కొన్నారు. టఫ్ ఐడీసీ కింద నిధులు మంజూరు చేశారని తెలిపారు. అన్ని రహదారుల మీద భవిష్యత్ లో ఇబ్బందులు రాకుండా హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని, జెర్రిపోతుల వాగు, రామాటాకీస్, గోపాల్ పేట, కంచిరావుపల్లి చాపల వాగు వద్ద బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తయ్యాయని వివరించారు. వనపర్తిని జిల్లాను చేయడంతో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని, ఇక్కడనివసించే ప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషిచేస్తున్నామన్నారు. త్వరనే అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని సూచించారు. వనపర్తి జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన (టియుఎఫ్ఐడిసి) కింద వనపర్తి పెబ్బేరులకు రూ.55 కోట్ల మంజూరు చేసిన మంత్రి కేటీఆర్‌కు నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 29న కేటీఆర్ రాక సందర్భంగా అత్యంత భారీ బహిరంగసభను నిర్వహిస్తామని, సభ విజయవంతానికి వనపర్తి అభివృత్తికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజలె తొలిసారి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ మంత్రిగా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ శాఖకు వన్నె తెచ్చానని అన్నారు. ప్రజలు అశీర్వదించి మరోసారి గెలిపిస్తే వనపర్తి బలమైన భవిష్యత్ కు పునాది వేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పెబ్బేరు వైస్ చైర్మన్ కర్రె స్వామి, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ తదితరులు హాజరైయ్యారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి



కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులకు దిశనిర్దేశం చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 29న ఐటీ, మున్సిపల్ పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ వనపర్తి జిల్లాలో పర్యటించనున్నారు. వనపర్తిలో మొత్తం రూ.666.42 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవల కార్యక్రమానికి ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం, గంజ్ లో టౌన్ హాల్, సమీకృత మార్కెట్, మెడికల్ కళాశాల ప్రాంతాలను మంత్రి.నిరంజన్ రెడ్డి కలెక్టర్.తేజస్ నంద లాల్ పవర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ పర్యటన, బహిరంగసభ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా రూ.425 కోట్ల మిషన్ భగీరథ ప్రారంభం రూ.73 కోట్ల బైపాస్ రహదారి నిర్మాంచిన ఆచార్య జయశంకర్ పార్క్, కాంస్య విగ్రహం ఆవిష్కరించనున్నారరు. రూ.2.80 కోట్లతో నిర్మించిన షాదీఖానా ప్రారంభం, రూ.2.75 కోట్లతో నిర్మించే బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాలకు శంకుస్థాపన చేయనున్నారు. నాగవరం వద్ద రూ.1.20 కోట్లతో నిర్మించిన భూసార పరీక్షల కేంద్రం, రూ.50 లక్షలతో నిర్మించిన యానిమల్ కేర్ మూనిట్, రూ.కోటీతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ప్రారంభించనున్నారు. రూ.22 కోట్లతో నిర్మించే వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల వసతి గృహాలకు శంకుస్థాపన, రాజభవనం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రూ.కోటితో రాజీవ్ చౌక్‌లో నిర్మించిన సురవరం గ్రంధాలయం, గంజ్ లో రూ.20 కోట్ల సమీకృత మార్కెట్, రూ.5.75 కోట్లతో నిర్మించిన టౌన్ హాల్ ప్రారంభించనున్నారు. పీర్లగుట్టలో రూ.15.50 కోట్లతో నిర్మించిన 294 డబల్ బెడ్రూం ఇండ్లు రూ.1.25 కోట్లతో నిర్మించిన వైకుంతధామం ప్రారంభిస్తారు. రూ.48.50 కోట్లతో నిర్మించే పెబ్బేరు రహదారి పనులు, రూ.25.52 కోట్లతో నిర్మించే జేఎన్ టీయూ హాస్టల్ భవనాలకు శంకు స్థాపన చేయనున్నారు. గంజ్‌లో ఐటీ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 29న మంత్రి.కేటీఆర్ వనపర్తి లో మొత్తం రూ.666.42 కోట్ల పనులకకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారని మంత్రి.నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ఈ నెల జరిగే కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలని మంత్రిపిలుపునిచ్చారు. మంత్రి వెంటజిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, మార్కెట్ చైర్మన్‌పలుస రమేష్ గౌడ్, మున్సిపల్‌చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటీ శ్రీధర్, సూపరిండెంట్ ఇంజనీర్ రాధాకృష్ణమూర్తి, డి ఈ, ఈ నాగేశ్వరరావు, ఏఈ కృష్ణయ్య, కాంట్రాక్టర్, డి ఎం ఓ స్వరణ్ సింగ్, మార్కెట్ సెక్రటరీ లక్ష్మయ్య కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ల సమస్యలను పరష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాసన్న

**వనపర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల న్యాయపరమైనా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష శుక్రవారం నాటికి 89వ రోజుకు చేరుకుంది. రిలే నిరహార దీక్ష చేస్తున్న స్వీపర్లకు ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి కె.మాసన్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా స్వీపర్లు కొందరు నెలకు రూ.1623 జీతం, మరికొందరు రూ.4వేల వేతనానికి పనిచేస్తూ శ్రమదోపిడికి గురయ్యారన్నారన్నారు. ప్రభుత్వంలోని ఏ శాఖలో కూడా ఇంత తక్కువ వేతనానికి పని చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.26,000 వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.15లక్షలు, చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, హెల్త్ కార్డులు, తదితర డిమాండ్లతో కూడిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, కార్యదర్శి ఖాజా పాషా, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన స్వీపర్లు పాల్గొన్నారు.

# గంజాయికి అడ్డాగా మారిన నాగర్‌కర్నూల్..

-మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం గంజాయికి అడ్డాగా మారిందని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూంలలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ పరంపర ఇలాగే కొనసాగితే నాగర్‌కర్నూల్ యువత జీవితం గందం గోళమవుతుందన్నారు. కల్లులో కల్తీ జరపడం, గంజాయి సాంస్కృతి పేట్రేగిపోతుందని, సమాజానికి చేటు చేస్తాయని హెచ్చరించారు. కల్లులో కల్తీ జరిగినట్లు ల్యాబ్ రిపోర్టులు నిర్ధారించిన, ఈ విషంపై 6 సంవత్సరాలుగా స్టే కొన సాగడమేంటని ప్రశ్నించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించారని నాగం సూచించారు. గంజాయి విషయంలో పోలీసుల వైఖరి ఆశ్చర్యం కలిగిస్తోందని విస్తుపోయారు. దీనిని నియంత్రణలోకి తీసుకొని రావడానికిఎక్సైజ్, పోలీస్‌శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు అడ్డగోలుగా దందా సాగిస్తున్నారని నాగం విమర్శించారు. కోట్ల విలువైన ఆర్అండ్‌బీ గృహ స్థలంపై నిర్వహించిన అవకతవకల విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని నాగం డిమార్ చేశారు. అసంపూర్తి భవనాలను వెంటనే పూర్తి చేసి అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్టవేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, అర్థం రవి, బాలాగౌడ్, పాండు, లక్ష్మయ్య, కోటయ్య, రాములు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేయాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కల్వకుర్తి, సెప్టెంబర్22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసన సభ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి సరిహద్దు సమావేశాన్ని కల్వకుర్తి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహలు హజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశం మరియు నిష్క్రమణ మార్గాల్లో 24/7చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందిగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ మనోహర్‌సూచించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వ్యాపారాణ నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు తయారు చేసుకో వాలన్నారు. సరిహద్దు ప్రాంతాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణలో కొరకు చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు. సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయంతో సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్, సైదరాబాద్, రాచకొండ ఏసీపీలు పాల్గొన్నారు.

## 1వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



కాలనీల్లో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 1వ వార్డులోని విద్యానగర్ కాలనీలో గత నాలుగేళ్లుగా పై నుంచి వచ్చిన వర్షపు నీళ్లతో ఇండ్లు నిండిపోతున్నాయని, వర్షపు నీళ్లతో పాటు పురుగులు, పాములు కూడా వస్తున్నాయని, ఈ సమస్యలపై గతంలో కాలనీ వాసులు, కౌన్సిలర్, మున్సిపాలిటి చైర్మన్, ఎమ్మెల్యేలను కూడా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా నాయకులు మొగిలి దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్‌లతో పాటు బీజేపీ నాయకులు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా సమస్యను నాన్చుతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటిని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, బోడ నర్సింహ్మ, బాబిదేవ్, శ్రీధర్, నరేష్‌గౌడ్, లక్ష్మినరసింహ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ అథ్లెట్‌గా పార్వతి..

**మక్తల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ఈనెల 16న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో ని ర్వహించిన మొదటి ఖే లో ఇండియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలో లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు 4 బంగారు పతకాలు, 3 సిల్వర్ పతకాలు సాధించినట్లు కోచ్ జగదీశ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులలో పి. పార్వతి 50 మీటర్లు, 100 మీటర్లు, సిల్వర్ మెడ ల్, రాజేశ్వరి 400 మీటర్లు వీరందరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విష్ణు లాంగ్‌జంప్ గోల్డ్ మెడల్ (పభుత్వ ఉన్నత పాఠ శాల) సాధించారు. ఉత్తమ అథ్లెట్‌గా పి. పార్వతి రెండు గోల్డ్ మెడ ల్స్ సాధించింది. వీరందరికి పాఠశాలప్రధానోపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆలకు గద్దేగూడెం గ్రామస్థుల సన్మానం

**దేవరకద్ర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డికి గద్దేగూడెం గ్రా మస్థుల ఘనంగా సన్మానించారు. గద్దేగూ డెం నుండి కోటకద్ర వరకు బీటి రోడ్డు నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.2కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో ఆ గ్రామస్థులు ఎమ్మెల్యే ఆలను మ ర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యంపీపీ కుర్వ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డిలకు కూడవారు ఘనంగా సన్మాపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుప్రసాద్, గణేశ్, మా ధవులు, రాజు తది తర గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో డీసీసీ అధ్యక్షుడి పూజలు

**దేవరకద్ర, సెప్టెంబరు22 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఆయా వినాయక మండపాలలో శుక్రవా రం డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా వి నాయక మండపాల వద్ద డీసీసీ అధ్యక్షుడికి ప్రసాదాలను అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో కూడ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా మధుసూధన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఎరాలో యునాని వైద్యశిబిరం..!!

**భూత్పూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని న్యూఎరా హై స్కూల్‌లో భూత్పూర్ వైద్య, ఆరోగ్యశాఖ అనుబందంగా ఉండే యునాని విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యునాని వైద్యశిబిరం నిర్వహించారు. యునాని వైద్యనిపుణులు డాక్టర్ జహీరొద్దిన్ బాల బాలికలు, ఉపధ్యాయులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ భరద్వాజ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్ బోడ పై బిఎస్పి నాయకుల ఫిర్యాదు

**పానగల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వా క్యాలు చేసిన ఎన్, ఆర్ఐ. రాజ్ బో డాపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ...స్థానిక పోలీస్ స్టేషన్లో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ నౌసోల్ల గోపాల్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు ఎ. ర్యాదు ప్రతిని స్థానిక ఎస్సై వేణు కు అందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ..ఎలాంటి ఆధారాలు లేకుండాబీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై రాజ్ బోడా చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే రాజ్ బోడా బేషరతుగా ప్రవీణ్ కుమార్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ బోడా పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మండల కమిటీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పాన్ గల్ మండల సోషల్ మీడిమా ఇంచార్జ్ నౌసోల్లఅనిల్, అధ్యక్షుడుఅంజి, శివ, కరుణాకర్, హరి వినోద్, పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయాన్ని తరలించొద్దు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని ఊరు బయటకు తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఆపాలని అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ శుక్రవారంప్రకటనలో డిమాండ్‌చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని తరలించొద్దని ప్రజల తరుపున అధికారులను విజ్ఞప్తి చేశామన్నారు. విజ్ఞప్తి మేరకు తహశీల్దార్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.